మోతె : అన్నారిగూడెంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అవకాశవాదులను ఓటుతో తరిమికొట్టాలి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ● మోతె మండలంలో ఎన్నికల ప్రచారం

మోతె, నవంబర్ 16 : నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు కావాలా లేక.. బెంగళూర్‌లో ఉండే నాయకుడు కావాలా అన్నది ప్రజలే తేల్చుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మోతె మండలంలోని బోడబండ్లగూడెం, అన్నారిగూడెం, ఉర్లుగొండ, రాందాస్ తండా, కరక్కాయలగూడెం, విభలాపురం, మామిళ్లగూడెం, కొత్తగూడెం, తుమ్మలపల్ల, హుస్సేనాబాద్, మోతె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగు నీరందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. కోదాడలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ వల్లే జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మద్దతు ధర, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడంతో రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం పండుగలా మారిందన్నారు. నాడు కరెంట్ కోసం రోడ్లక్కిన ప్రజలు, ప్రస్తుతం 24గంటల కరెంట్‌తో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. వారెంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికను వివరించి మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, మిక్కిలినేని సతీశ్, సర్వారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ పల్స్ మల్సూర్, సర్పంచులు సాయికృష్ణ, చిన్న వీరస్వామి, వాసంశెట్టి రమేశ్, యుగంధర్‌రెడ్డి, నర్సింహారావు, మిక్కిలినేని పురుషోత్తంరావు, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, దేవలనాయక్, సోమేశ్‌గౌడ్, ఎలమంచి సురేందర్‌రెడ్డి, ఆర్కే మంజుల, నాయక్, జాన్‌పాషా, మద్ది మధుసూదన్‌రెడ్డి, కట్ల నర్సయ్య, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, వీరస్వామి, ప్రభాకర్‌రెడ్డి, సీతారాములు, రాంమ్మూర్తి, వెంకటరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మార్బుల్ వర్కర్స్ యూనియన్ నాయకుల మద్దతు

కోదాడ : సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని మార్బుల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు తనకు మద్దతు ప్రకటించిన సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషి చేశామన్నారు. అతి తక్కువ కాలంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించడంతో పాటు కార్మికులను సైతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచామన్నారు. 2014కు ముందు కార్మికులు పని చేసేందుకు పని దొరికేది కాదని ప్రస్తుతం ఎక్కడ చూసినా పచ్చని పంటలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలు వింటే మళ్లీ పదేండ్లు వెనక్కి పోయి కరువు విలయతాండవం చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్‌కు కార్మికులు, కర్షకులు ఓటేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. యూనియన్ అధ్యక్షుడు గురి అచ్చయ్య, కార్మిక విభాగ బాధ్యులు ఎస్‌కే.నయీం, చింతల లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గోవిందు, వీరబాబు, రామారావు, సైదులు, మీరతో పాటు 200మంది కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌తో కలిసి బీఆర్ఎస్‌కు మద్దతుగా నినాదాలు చేస్తున్న మార్బుల్ యూనియన్ కార్మికులు

మల్లయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలి

కోదాడ రూరల్ : కూచిపూడి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల : నర్సింహాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

● నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కోదాడ టౌన్, నవంబర్ 16 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 35వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సతీమణి ఇందిర, కోడలు నవత, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి, దేవమణి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : కారు గుర్తుకు ఓటు.. అభివృద్ధికి మార్గంగా ఓటర్లు గుర్తుంచుకుని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు, కూచిపూడి ఎంపీటీసీ శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్‌కే.నబీ, మాజీ సర్పంచ్ బాబూరావు, తెల్లగొర్ల కొండ, గంగయ్య, గోవిందస్వామి, రాజారావు, గోపికృష్ణ, రామారావు, సతీశ్, రామాంజి, సతీశ్, పెద్దఖాసీం పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే మల్లయ్యయాదవ్ గెలపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మ చిన్నవెంకన్న, కారింగుల సైదులు, అల్లి చిన్నరామయ్య, అల్లి కనకరావు, బొమ్మ అంజయ్య, కేశగాని వెంకన్న, చెరువుపల్లి లింగయ్య, వీరబోయిన శ్రీను, కేశబోయిన వెంకన్న, పానుగుల లింగయ్య, లక్ష్మయ్య, బొబ్బయ్య, ముత్తయ్య, నాగేశ్వరరావు, గోపి, సాయి పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో కేశబోయిన మురళీకృష్ణ, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు మేకల వీరేశం, మేకల వీరబాబు, వెంకటేశ్, మురళి పాల్గొన్నారు.

చిలుకూరు : మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు గడపగడకు ప్రచారం చేశారు. రామాపురంలో ఎన్నికల కమిటీని కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొండా సైదయ్య, నాయకులు దొడ్డా సురేశ్, శివాజీ, బెల్లంకొండ నాగయ్య, కస్తూరి సైదులు, పిల్లుట్ల వెంకయ్య, భిక్షం, వెంకటి, కాశయ్య, పాషా, వీరబాబు పాల్గొన్నారు.

నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరు : జేజేనగర్‌కాలనీలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

● బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్

మునగాల, నవంబర్ 16 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 18నుంచి మండల వ్యాప్తంగా నిర్వహించనున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్ కోరారు. మండలంలోని మాధవరంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18న మాధవరం, ఈదులవాగు తండా, నేలమర్రి, వెంకటరామాపురం, కలకోవ, మునగాల, జగన్నాథపురం, 19న నరసింహులగూడెం, రేపాల, సీతానగరం, విజయరాఘవాపురం, నారాయణగూడెం, కృష్ణానగర్, బరాఖత్‌గూడెం, 20న కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, గణపవరం, ముకుందాపురం, ఆకుపాముల, కోదండరామాపురం, నర్సింహాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ పోయినది
కొండోజు దుర్గాదేవి W/o.నర్సింహ్మ చారి, గాయత్రి నగర్, నల్లగొండ (Town & Dist) నివాసికి చెందిన నిడమనూరు (V & M) నల్లగొండ (Dist.)లో Sy.No.230లో 164, Sq Yard'sకు సంబంధించిన ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ (No.5884/2018) పోయినది దొరికినవారు సంప్ర|| 9494896558.
NLG-

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	మిర్యాలగూడ : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638